# మేడి పండు

రచన;
శ్రీ రామచంద్

సాయం సంధ్య ప్రవేశించింది చల్లగా, చొరవగా వచ్చేసే చుట్టంలాగ సూర్యుడు నీరసంగా పడమటి కొండల చాటుకి తప్పుకుంటున్నాడు. పడమటి దిక్కంతా ఎరుపు వర్ణం పులుముకొంది. విశాలాకాశంలో మేఘాలు దూది పింజల్లా తేలిపోతున్నాయి. పక్షులు కిలకిల రవాలు చేసుకుంటూ గూళ్ళవేపు పరుగెడుతున్నాయి. చల్లటి గాలివీస్తూ ఎంతో హాయి గొల్పుతుంది.

కృష్ణమూర్తి నడుస్తున్నాడు యాంత్రికంగా అడుగులు వడివడిగా పడుతున్నయ్! అతని మనసు ఆనందంతో ఉరకలు వేస్తూంది. ప్రేమనే సమాగానికై పరుగులు తీస్తూంది.

కృష్ణమూర్తి నోటిలో సిగరెట్ ఆరిపోయింది. చిరాగ్గా తీసిపారేసి మరోటి వెలిగించాడు. పొగ రింగు రింగులుగా గాలిలో తేలుతూంది. అతని మనస్సానందంలో దూదిపింజలా తేలుతూంది. అతని ఆలోచన్లు ప్రేయసి కేసి మళ్ళాయి.

'...నిజంగా మోహిని ఎంత అందమయింది. ఏశిల్పి విశేష ప్రయాసలకోర్చి, తన శిల్ప నైపుణ్యంనంతా కూర్చి మలచిన సుందర శిల్పంలాగుంటుందామె రూపం. తెల్లటి మేని ఛాయ, నల్లటి కురులు, పండిన దొండ పండులాటి పెదవులు, అప్పుడే విచ్చిన గులాబి రేకల్లాటి బుగ్గలు: చిన్న మూతి, సన్నని నాశిక, శంఖవులాటి మెడ. ఆమె దొరకటం తన అదృష్టం. తన పూర్వజన్మల తపఫలం' ఆమెతో పరిచయం అతివిచిత్రంగా జరిగింది. ఆ సంఘటన మదిలో మెదిలింది....

...ఓ రోజు స్నేహితునికి మేరేజ్ ప్రజంటేషను కొందామని ఓ షాపులో అడుగెట్టాను. అది చాలా పెద్ద షాపు. అద్దాలతో ధగధగా మెరుస్తుంది. పైగా మెర్క్యూరీ లైట్ల కాంతి వాటిపైబడి ఆ కాంతిని మరింత ఇనుమడింప చేస్తుంది.

కృష్ణమూర్తి షాపంతా తిరుగుతున్నాడు ఒక్కొక్క ఆర్టికల్ చూస్తూ, ఒక్కసారతని దృష్టి ఒక పెయింటింగ్ పై బడింది. అది రాధాకృష్ణులవర్ణ చిత్రం, అందంగా చక్కగా ఫ్రేమ్‌కట్టబడి ఉంది. అది చేతో పట్టుకొని తన్మయత్వంతో తిలకిస్తున్నాడు.

'ఏమండీ! మీరు తీసుకుంటున్నారా!' అన్న స్వరం కోమలంగా, మృదుమధురంగా కర్ణపుటాలకు సోకగానే వెనుదిరిగాడు. సాక్షాత్తు ఏ దేవతో! అప్సరసో దివినుండి భువికి దిగి వచ్చిందా! అన్పించింది. కృష్ణమూర్తి వెనుదిరగగానే ఆమె కాస్త తడబడింది. అతిడి చాటులో కదిలిన ఆమె కనురెప్పలు, సిగ్గుతో ఎరుపెక్కిన ఆమెను బుగ్గలు ఎంతో అందంగా, పదేపదే చూడాలనిపించింది కృష్ణమూర్తికి. ఆమె మూర్తి అతని హృదయంలో చెరగని ముద్ర వేసుకుంది.

'మీరు తీసుకుంటున్నారా?!' – తిరిగి ప్రశ్నించింది.

వెంటనే తుళ్ళిపడి ఈ లోకంలోకొచ్చి పడ్డాడు. 'ఏం' మీరు తీసుకుంటారా! అన్నాడు.

'మీరు తీసుకోకపోతే నే తీసుకుందామని'– అన్నది.

కృష్ణమూర్తి కిందుకో ఇచ్చెయ్యాలనిపించింది. 'ఆఁ వాడి కిదికాకపోతే మరోటి తీసుకోవచ్చు' అనుకొని 'ఓ.ఎస్. మీరే తీసుకోండి. నే ఊరికే చూస్తున్నాను'– అంటూ ఇచ్చేశాడు.

'చాలా థ్యాంక్సండీ' – అన్నది వెళ్ళిపోతూ.

'నో మెన్షన్ ప్లీజ్'–అన్నాడు అలా అయోమయంగా చూస్తు.

తరువాతో వారి సినిమాలో కనిపించింది. కృష్ణమూర్తి రెండు టిక్కెట్లు రిజర్వు చేసుకొని స్నేహితుడు శ్రీకాంత్ కోసం ఎదురుచూస్తున్నాడు, ఇంతలో రిక్షాదిగి ఎదురుగా వచ్చింది మోహిని.

కృష్ణమూర్తి ధైర్యంచేసి పల్కరించాడు. ఆమె అయోమయంగా చూసి అంతలో గుర్తు తెచ్చుకొని 'ఆరోజు షాపులో కనిపించారుకదూ! నిజంగా ప్రజెంట్ డంగా ఉందండీ మీ సెలక్షను అందరూ నన్ను మెచ్చుకోటమే. అది ప్రజంట్ చేసినందుకు మీకు చాలా థ్యాంక్స్' అంది.

'ఆఁ దానికేంలెండిగానీ! ఏంటి ఒక్కరే వచ్చినట్టున్నారు. మీ వారూ...'

'నో నో నాకింకా మేరేజ్ కాలేదు' అంది కొంచం సిగ్గుపడుతూ.

కృష్ణమూర్తికి చెప్పలేని ఆనందంకల్గింది ఆనందంతో అతని మనసు చిందులు తొక్కింది. ఆకాశంలో దూది పింజలా తేలి పోసాగింది.

ఆమె దృష్టి అన్ని బుకింగ్స్ వైపు మళ్ళింది. అన్నిటి వద్దా 'హౌస్ ఫుల్' బోర్డ్ లున్నాయి.

ఆమెకు నిరాశ కల్గింది. ఎంతో ఆశగా సినిమా చూడాలనొచ్చింది. తీరా వచ్చేసరికి టిక్కెట్లయిపోయాయి 'మీకు టిక్కెట్లు దొరికాయా!' అన్నది అతనలా తేలిగ్గా నిల్చొని చూస్తుంటే దొరుకుతాయనే అనుమానంతో.

ఆఁ ప్రొద్దుటే రిజర్వు చేశాను రెండు టిక్కెట్లు! మా ఫ్రెండొకడింకా రాలేదు, వాడిగురించే నిలబడ్డాను,

చూస్తూంటే వచ్చేటట్లు లేదు మీకేం అభ్యంతరం లేక పోతే...అన్నాడు.

నో! నో! అభ్యంతరం దేనికి! అంతకంటేనా! చాలా థ్యాంక్స్! ఇప్పుడు మళ్ళీ వెనక్కి పోవాలా! అనుకుంటు న్నాను. రక్షించారు!' – అంటూ పర్సు తీయబోయింది.

'నో! నో! వీల్లేదు! పదండి టైమవుతూంది' – అంటూ దారితీశాడు బాల్కనీలో.

'ఆ శ్రీకాంత్ గాడు రాక పోవటం మంచిదయింది. మంచి అవకాశం దొరికింది. పోనీ రాకుండ మంచి ఉపకారం చేశాడు' అంటూ మెచ్చుకున్నాడు. క్షణం క్రిందట' వెధవ! ఇంకా రాలేదు! వస్తానంటూ మోసం చేశాడు' అని తిట్టినవాడినే!

కృష్ణమూర్తి దృష్టి సినిమాపై ఉంది. మనస్సు ఆలో చనల్లో తేలుతూంది. 'మీ కభ్యంతరం లేకపోతే మీ పేరూ!' అన్నాడు.

నో! నో! అభ్యంతరం దేనికి... నా పేరు మోహిని.... అంది.

గుడ్! నిజంగా ఆ పేరు మీకు సరిగ్గా సూటయింది చూశారూ! కొందరికి పేర్లకే అసలు సరిపోదు. లావణ్య అనే పేరుగల అమ్మాయి దానికి వ్యతిరేకంగా ఉంటుంది. కాని మీకు మాత్రం సరిగ్గా సరిపోయింది ..' అన్నాడు మెచ్చుకుంటూ.

'అఁ అలాగా! నవ్విందామె! అలా నవ్వుతూంటె ఆమె అందమైన పలువరుస ఆ చీకటిలో తళుక్కున మెరిసింది. పన్నీటి జల్లు చిలికినట్లయింది, వేయి జ్యోత్స్నలు వెల్గినట్లయింది' ఆమె అలా నవ్వుతుంటె బాగుండు ననిపించిందతనికి.

అలా అలా వారి స్నేహం క్రమంగా వృద్ధిపొంది పందిరకల్లు కొన్న లతలా పెనవేసుకుంది గాఢంగా.

చేతిలో సిగరెట్ చివరదాక కాలి వేలు చురుక్కు మనే సరికి ఆలోచనల్నుండి తేరుకున్నాడు. గబగబా నడక సాగించాడు.

* * * *

సాయంకాలం మేమో బీచ్ అంతా మంచి సందడిగా ఇసుక వేసినా రాలనంతగా జనంతో ఉంది. కెరటాలు ఉవ్వెత్తుగా లేచి రాళ్ళపైపడి విరిగిపోతున్నాయి. ఇసుకలో చిన్న పిల్లలు పిచ్చుకగూళ్లు, దేముడిగుళ్లు కడుతు ఆడుతున్నారు, చేపలవాళ్లు వలత్రాళ్ళను కట్టుకుంటూ కూర్చున్నారు. కూని రాగాలు పాడుకుంటూ దూరంగా సముద్ర మధ్యన లంగరు వేస్తున్న బెడల్లో లైట్లు మెరుస్తు న్నాయి. కొండమీద లైటుహౌస్ గిరగిరా తిరుగుతూంది కాంతులు విరజిమ్ముతూ.

ఒడ్డున ఇసుక తిన్నెపై కూర్చున్నారు, మోహిని, కృష్ణమూర్తులిద్దరూ! ఇద్దరి మధ్యా మౌనం రాజ్యం చేస్తూంది. కృష్ణమూర్తి పిడికిలితో ఇసుకను నెమ్మదిగా ధారగా వదులుతున్నాడు. ఆమె కుతిమెత్తగా తన సన్నని సుకుమారమైన చేత్తో ఇసుకను నున్నగా రాసి ఏకేవో రాస్తు చెరుపుతూంది.

'మోహినీ! మీ తలిదండ్రు లెక్కడున్నారు' – అన్నాడు నిశ్శబ్దాన్ని భంగంచేస్తూ!

'ఏం? అలా అడుగుతున్నారూ!' అంది నవ్వుతూ.

'ఏంలేదు మోహినీ! మీ పెద్దవాళ్ళతో మాట్లాడి నిన్ను నాదాన్నిగా చేసుకుందామని' – అన్నాడు.

ఆమె జవాబివ్వలేదు మౌనంగా ఊరుకుంది, కొద్ది క్షణాలు గడిచాక అంది...'నాకెవరు లేరు. నేనిదివరకు హైదరాబాద్‌లో ఓకంపెనీలో టైపిస్టుగా పనిచేసే దాన్ని. ఇప్పుటందులో తీసేశారు. అప్పట్నించీ ఈ ఊర్లో మా చుట్టాలు వరుసకు అక్కయ్య అవుతారు. వాళ్ళింట ఉంటున్నాను,'–అన్నది కొంచం బాధగా.

'బాధపడకు మోహినీ! నాకు ఎవ్వరూ! లేకపోవట మేమిటి నాకు నేనున్నాను! నాకు నీవున్నావు' అన్నాడు. ఓదార్పుగా.

'మరివేం కట్నాలు అవి ఇచ్చుకోలేం, మీ రెక్కడ మేమెక్కడ' – అంది నిరాశగా!

'మోహినీ! నిన్ను కట్నం కోసంకాదు నేను కోరేది. నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. చెప్పాలంటే ఆరాధిస్తున్నాను. ఇంక కట్నం తీసుకొని పెళ్ళిచేసుకొనే తంటటి ఖర్మ పట్టలేదు. మాకు పదేకరాల భూమిఉంది. ఓపెద్ద ఇల్లుంది. ఆపైన నెల కారొందలువచ్చే ఉద్యోగం ఉంది – అన్నాడు.

మోహినీ ఏమీ మాట్లాడలేదు ఇంతలో......ఏరా కృష్ణమూర్తీ అంటూ వచ్చాడో యువకుడు, వయస్సు ముప్పై సంవత్సరాలుంటయ్, పొడవుగా వానికి తగ్గ లావుగా అందంగా ఆకర్షణీయంగా ఉన్నాడు.

ఏరా మధూ ఏమిటి సంగతులు! రారా కూర్చో అన్నాడు ఇసుకలో చోటు చూపెడుతూ.

చూడు మోహినీ! ఇతను నా ఫ్రెండ్ పేరు మధుసూధన్! బొంబాయిలో లక్షలు గడించి వచ్చాడు.

'ఏరా కృష్ణమూర్తి ఏం చేస్తున్నావ్ ఇప్పుడు' అన్నాడు.

'ఇక్కడ హిందుస్తాన్ షిప్‌యార్డ్ కంపెనీలో అకవున్‌టెంట్‌గా పనిచేస్తున్నాను. నెల కారేడందల దాక వస్తుంది. అయినా వాడే చెప్పాలి! నీతో కంపేర్ చేస్తే ఇదో పెద్ద ఉద్యోగమా!' అన్నాడు.

(తరువాయి 11వ పేజీలో)

(6వ పేజీ తరువాయి)

చాలా సేపలా కబుర్లలో మునిగిపోయి కాలాన్నే మరచిపోయారు.

'చీకటి పడిందిరా, ఇక లేద్దాం' అంటూ లేచాడు మధు ఇద్దరూ లేచారు.

'బయట చాక్లెట్ కలర్ ప్లిమత్ కారు మెరుస్తుంది, కారు తలుపుతీసి రండి డ్రాప్ చేస్తాను' అన్నాడు. ఇద్దరూ బ్యాక్ సీట్లో కూర్చొన్నారు. కారు మెత్తగా కదిలింది.

'కృష్ణమూర్తి ఇంటముందాగింది కారు. ఇద్దరికీ గుడ్ బై చెప్పి ఒరే రేపు సాయంత్రం రారా' - అన్నాడు.

'ఓ.ఎస్. అలాగే లే'_అంటూ కారు స్టార్ట్ చేశాడు మధు.

* * * *

మర్నాడు సాయంత్రం తొందరగా ఇల్లుచేరి హడావుడిగా తయారయ్యాడు స్నేహితుడి రాకకై ఎదురుచూస్తూ. ఇంతలో మధు రాలేదు. కాని పోస్టల్ మెసెంజర్ వచ్చాడు టెలిగ్రాం పట్టుకొని.

టెలిగ్రాం తీసుకొని విప్పాడు. హఠాత్తుగా కొయ్యబారిపోయాడు. అతని ఆనందమంతా ఇసుకలో పడ్డ నీటి బిందువులా మాయమయింది. భయం, ఆవేదనా కలుగ నారంభించాయి మనసులో.

ఇంతలో మధూ, మోహినీ వచ్చారు.

'ఏమిట్రా అదోలాగున్నావ్ ఏమిటి సంగతి' అన్నాడు కృష్ణమూర్తి విషాదవదనం చూసి.

'మా ఫాదర్‌కి సీరియస్‌గా ఉందిట్రా టెలిగ్రాం వచ్చిందిప్పుడే! నీ కోసమే వెయిట్ చేస్తున్నాను. సారీ! ఏమనుకోకు! నిన్ను చూసి చాలా రోజులయింది. మనం కలిసి ఎంజాయ్ చేయటానికి వీలులేకపోయింది' _ అన్నాడు బాధగా.

'పర్వాలేదులే నేనింకా [illegible] ఉంటాను ఈ ఊర్లో! సాయంత్రం ఆరున్నరకి ట్రైనుంది వెంటనే బయల్దేరు'_అన్నాడు మధు.

* * * *

పది రోజులు గడిచాయి. కృష్ణమూర్తి తిరిగొచ్చాడు తండ్రికి రోగం నిమ్మళించగానే! హోల్డాలు రూమ్‌లో పడేసి, స్నానాదికాలు ముగించి బయటపడ్డాడు. తిన్నగా మధు వుంటున్న హోటల్ వైపు దారితీశాడు.

హోటల్ అప్సరా నుంచి మధు మోహినీ బయటకొస్తూ ఎదురయ్యారు కృష్ణమూర్తికి.

'ఏరా కృష్ణమూర్తీ! ఎలా ఉంది మీ ఫాదర్‌కి, ఇంతకీ ఎప్పుడొచ్చావ్'_అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు పలకరించి.

'ఇప్పుడే వస్తున్నాను ఊరినుంచి, మా నాన్నగారికి ప్రస్తుతం బాగానే ఉంది.' అన్నాడు.

ఒరేయ్ కృష్ణమూర్తీ నీకో గుడ్ న్యూస్ రా!' మోహినీ నేనూ వివాహం చేసుకోబోతున్నాం త్వరలో! బొంబాయిలో వివాహం నువ్వు ముందుగానే రావాలి తెల్సిందా!'_అంటూ చెప్తున్నాడు.

ఒక్కసారి షాక్ లా తగిలిందా వార్త కృష్ణమూర్తికి. గుండె ఆగినంత పనైంది. తలపై వేయి సుత్తులతో బాదుతున్నట్టనిపించింది. కళ్లు తిరుగుతున్నట్లు ఫీలయ్యాడు.

'ఒరే ఇది నాకు గుడ్ న్యూస్ కాదురా! వెరీ బాడ్ న్యూస్'_అనుకుని. 'అలాగేలే తప్పకుండా, ఏమిటింత హఠాత్తుగా నిర్ణయించుకున్నావ్!' - అన్నాడు ఏదో మాట్లాడాలని.

'ఆలస్యం అమృతం విషం' అన్నారుగదా! అయినా మోహినిలాంటి అందగత్తె దొరుకుతుందిరా ఎన్నాళ్ళైనా నాకు! ఆలస్యం చేస్తే ఎక్కడ దక్కకుండా పోతుందోనని వెంటనే నిర్ణయించుకున్నాను' అన్నాడు.

'ఇది అందగత్తె కాదు మోసకత్తె, తేనె పూసిన కత్తి పయోముఖ విషకుంభం!'_అనుకున్నాడు కసిగా!

'ఒరే కొంచెం పనుందిరా అర్జంటుగా ఏమనుకోకు!' అని గబగబా దాటేశాడు సమాధానం వినిపించుకోకుండా!

ఆలోచన్లు మెదడు నిండా తేనెపట్టుకు ముసురుకున్న తేనెటీగల్లా ముసిరి బాధ పెడుతున్నాయి.

'ఛీ, తను మోసపోయాడు. గుడ్డిగా ప్రేమించాడు, ఆరాధించాడు. తానామెను పొందుట తన అదృష్టంగా భావించాడు. దాని మోసం గ్రహించలేక పోయాడు, తన్ను నిజంగా ప్రేమిస్తుందని భ్రమించాడు. తేనెలొలికే మాటలకు మోసపోయాడు. లొంగి పోయాడు, వాటి వెనుక భయంకర కాలకూటవిషం దాగి ఉందని గ్రహించలేక పోయాడు. ఎండమావుల్ని చూసి నీరని భ్రమించాడు ఛీ కేవలం ఆడదాని చేతిలో మోసపోయాడు, ఇంతకంటె వేరే అవమానం ఏం కావాలి ఏ పురుషుడికైనా!...'

అతని ఆలోచనా స్రవంతికి అడ్డుకట్టపడింది. ఎదురుగా చిన్ననాటి స్నేహితుడు ప్రసాద్ కనుపించాడు.

'ఏరా, ఏమిటీ దీర్ఘంగా ఆలోచనల్లో మునిగిపోయినట్లున్నావే మూడుసార్లు పిలిచిన వినిపించుకోలేదు. అసలు నువ్వీ లోకంలో ఉంటేగా, వదుపిలేగా నీకు తెలిసొచ్చింది'_అన్నాడు ప్రసాద్.

'ఏరా ప్రసాద్ ఏంటి విశేషాలు? చాలా రోజులకి కలిశాం'_అన్నాడు కృష్ణమూర్తి ఆనందంతో!

'ఒరే మనం స్కూల్ ఫైనల్ తరువాత విడిపోయాం. తర్వాత నేను మా మామయ్య దగ్గరికి హైదరాబాదు వెళ్ళిపోయాను. ఇప్పుడు ఎమ్. కాం. ప్యాసయి లెక్చరర్‌గా ఉంటున్నాను అక్కడే. ఆఁ ఇంతకీ నీ సంగతేమిటి, ఏం చేస్తున్నావ్! ఉద్యోగమా! వ్యాపారమా!

'వ్యాపారం లేదూ పాడూ లేదూ! ఇక్కడే షిప్‌యార్డులో అకవుంటెంట్‌గా పన్జేస్తున్నాను.' అని, అవునూ! ఇంతకీ ఏమిటిలా హఠాత్తుగా ఊడిపడ్డావ్! ఏమిటి విశేషం? అన్నాడు.

'విశేషం ఏం లేదు! మా ఫ్రెండ్ మ్యారేజ్‌కని వచ్చాను నిన్న రాత్రయిపోయింది శలవుందికదా రెండు రోజులని ఉండిపోయా! రాత్రి ఎక్స్‌ప్రెస్‌లో వెళ్ళిపోదామనుకుంటున్నాను.

'ఏరా రాకరాక వచ్చావ్ కదా! మరి నాలుగురోజులు శలవు పెట్టలేక పోయావు' అన్నాడు కృష్ణమూర్తి భాదగా.

'లేదురా! పరీక్షలు ముందుకదా! ఎలావీలుంటుంది, శలవులిచ్చేశాక వచ్చేసి ఏకంగా నెల రోజులుంటాలే మీ ఇంట్లో ఏమంటావ్!'_అన్నాడు.

'అలాగే తప్పకుండా! ఆ మాట మీదే నిలబడుండు' సరేనా! అన్నాడు,

'ఓ. కె. అలాగే' అన్నాడు ప్రసాద్,

'పదరా, అలా బీచ్‌కి పోయొద్దాం. నీ ట్రైన్ కింకా చాలా టైముందికదా' అన్నాడు. కృష్ణమూర్తి.

* * * *

కృష్ణమూర్తి, ప్రసాద్ ఇద్దరూ బీచ్‌లో చాలాసేపు కూర్చుని, కబుర్లాడుకొని బయట కొస్తున్నారు. మధుమోహిని కారు దిగి క్వాలిటీ రెస్టారెంట్‌లోకి దారితీసారు.

'ఒరేయ్ ఈ జలగ ఇక్కడెవరో ఆసామి కార్ని పట్టినట్టుందిరోయ్!'_అన్నాడు ప్రసాద్.

'ఎవర్రా జలగ.'

'అదిగోరా! ఆ వన్నెటి విసనకర్ర! మోహిని! వాడెవడో పాపం అమాయకుడిలాగున్నాడు.' _అన్నాడు.

'నీకెలా తెలుసురా దాన్ని?'_అన్నాడాశ్చర్యపోతు.

ఓహ్! దాని సంగతా హైదరాబాదులో అందరికీ తెల్సు, అదో మేడి పండు. పైకెంత సౌమ్యంగా సుందరంగా ఉందో లోపలంత నీచంగా ఉంటాయి దాని ఊహాలు, ఆలోచన్లు అది చీరలు మార్చినట్లు పురుషుల్ని మారుస్తుంది. కాస్త డబ్బున్నవాడగుపడితే వాడి వెంటబడుతుంది. ప్రేమించానంటూ వాడి డబ్బు అయిపోగానే వాడ్ని వదలి ఇంకోవాడితో ఎగిరి పోతూంది. ఇదివరకు హైదరాబాద్‌లో ఉండేది. నాన్నేహితుడొకన్ని పట్టింది. దాంతో వాడి ఆస్తి హారతి కర్పూరంలా ఆరిపోయింది. వాడ్ని వదిలి ఇంకోడితో లేచిపోయింది.'



*

విశ్వభారతి ప్రొడక్షన్స్‌వారి

'కన్నకొడుకు'లో

శ్రీమతి అంజలి.

*

'ఒరే నిజమా! నేనూ దాన్ని ప్రేమించాను. చెప్పాలంటే ఎంతో గాఢంగా ఆరాధించాను. ఇప్పుడు దాని ప్రక్క నున్నవాడు నా స్నేహితుడు కాలేజీలో, ఆఖరికి వాడికి నేనే పరిచయం చేశాను దాన్ని. ఇంత మోసగత్తె అనుకోలేదు.'_అన్నాడు బాధగా.

'సరిసరి నీవూ పడ్డావన్న మాట దానివల్లో ఏమీడబ్బు గట్రా తగలెయ్యలేదుకదా'

'లేదు అది నన్ను ముందే వదిలేసింది. లేకపోతే నేను నాశనం అయ్యేవాడ్ని!'

'రక్షించింది నిన్ను వదిలేసి. జరిగిందేదో ఓ పీడకలగా మర్చిపో! అది నిన్ను వదిలేసినందుకు బాధపడకూడదు సంతోషించాలి'_అన్నాడు.

ఇద్దరూ బయటపడి బస్‌స్టాప్ దగ్గరకొచ్చారు, ఇంతలో బస్ వచ్చి ఆగింది.

'ఒరేయ్ కృష్ణమూర్తి వస్తాన్రా! ఉత్తరాలు రాస్తూండు' _ అనేసి గబుక్కున బస్‌లోకెక్కేశాడు, బస్ కదిలిపోయింది మిత్రులిద్దరిని విడదీసుకుంటూ:

* * * *

కృష్ణమూర్తి రూమ్‌కేసి దారితీశాడు. నడుస్తున్నాడే గాని అతని మనసు పరిపరి విధాల ఆలోచిస్తూంది. అతని మనసు ఆలోచనల్లో అస్తవ్యస్తమయింది.

...తను మోసపోయాడు, కేవలం ఆడదాని చేత మోసపోయాడు. అవును! ఇది వదిలిపోవటమే మంచిదయింది, వివాహం చేసుకునుంటే జీవితాంతం నమిలి పోయేవాడు దాని నిజ స్వరూపం తెలిశాక. దానిపై అందం చూసి మోసపోయాడు దాని హృదయాన్ని గ్రహించలేక పోయాడు. అందుకే అంటారు స్త్రీ హృదయం అగాధం అని. అసలు దీనికి హృదయం లేదు డబ్బుకోసం ఎంతటి నీచానికైనా పాల్పడుతుంది. ఇవాళ నాకు లేవు వీడికన్నా మిలియనారో ఏ కోటీశ్వరుడో దొరుకుతే వీడ్ని వదిలేస్తుంది ఛీ ఛీ ఇది స్త్రీ కాదు. దానికి హృదయం లేదు...

టప్ మని నెత్తిమీదేదో పడ్డంతోటే ఉలిక్కిపడ్డాడు. ఆలోచనలు పటాపంచలయ్యాయి. తీసి చూశాడు, అదో మేడిపండు, ఎంతో అందంగా మిలమిలా మెరుస్తూ అందంగా ఉంది, కాని అది తినడానికి పనికిరాదు. అందముండి ఏమి లాభం దానిలోపల పురుగులే కదా!

ఆలోచిస్తూ గబగబ రోడ్డును క్రాస్ చేయబోయాడు. ఎదురుగా వస్తున్న లారీని చూసుకోలేదు. అంతే! ఒక్కసారి అమ్మా!!! అన్నగావు కేక దిక్కులు పిక్కటిల్లే లాగ ప్రతిధ్వనించింది. అంతా ఒక్క విత్తలో జరిగిపోయింది. కృష్ణమూర్తి రక్తపు మడుగుల్లో పడిఉన్నాడు. చుట్టూ జనంమూగారు. ఏవేవో మాట్లాడుతున్నారు అదేమీ అతనికి వినిపించటం లేదు. అతని ప్రాణం అప్పటికే అనంతంలో లీనమయి పోయింది పాప భూయిష్టమయిన ఈ లోకాన్ని వదలి. అతని చేతిలోని మేడిపండు జారి జరిజరా దొర్లి కాలువలో పడిపోయింది.

*

లక్ష్మీ ఆర్ట్సువారి

'పంజరంలో పసిపాప'

చిత్రంలో

జ్యోతిలక్ష్మి

*

